# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం | 22 | మే | 2024     పేజీలు: 7


## దేవరకొండలో ఘనంగా నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



దేవరకొండ మే 21 (ప్రజా జ్యోతి ): దేవరకొండ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రధాని గా దేశం కోసం ఎంతో చేసిన మహనీయుడని, భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసింది స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు అనంతరం రాజీవ్ గాంధీ పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేణులు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

### శాసనమండలి ఉప ఎన్నికలో ఓటర్లు ఓటు వేసే సమయంలో

# జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన**




# పంట బీమాకు బయోమెట్రిక్ ప్రతిపాదన

- -రైతులతో డిక్లరేషన్ తీసుకున్నాకే...
- -ఉచిత పంటల బీమా పథకం యోచన
- -రానున్న వర్షాకాలం నుండే అమలు
- వ్యవసాయ శాఖ క్లస్టర్ల వారిగా కసరత్తు



నిడమానూరు, మే 21(ప్రజాజ్యోతి): రానున్న వర్షాకాలం నాటికి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయశాఖ క్లస్టర్లగా విభజించి వంటల బీమాకు బయోమెట్రిక్ విధానం ప్రతిపాదన అమల్లోకి తీసుకురావాలని కసరత్తు జరుగుతుంది. గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని మండలాల్లోని మండల వ్యవసాయశాఖ అధికారులతో, వ్యవసాయశాఖ విస్తరణ అధికారులతో సమన్వయ పరిచి పంటబుకింగ్ కు శ్రీకారం చుట్టనున్నారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలనే అంశంపై క్రాఫ్ ఇన్సూరెన్స్ విభాగం ఈ మేరకు అధ్యాయనం చేస్తుంది. ఈ నేపథ్యంలో సన్న చిన్నకారు రైతులు సాగు చేసిన వంటల ధృవీకరణకు రైతుల నుండి బయోమెట్రిక్ తీసుకోవాలనే ప్రతిపాదన తెరమీదకు వచ్చింది. ఇప్పటికే వ్యవసాయశాఖ క్రాప్ బుకింగ్ పోర్టల్ అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ముందుగా వంట రకం సేకరించి ధృవీకరణ కోసం రైతుల నుండి బయోమెట్రిక్ శ్రీకారం చుట్టిన అనంతరం రైతులతో డిక్లరేషన్ తీసుకున్నాకే ఉచిత పంటల బీమా పథకంపై ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేసే యోచనలో ఉంది. ప్రతి రైతు దగ్గర నుండి సర్వేనెంబర్ సాగు చేసిన పంట వివరాలు పట్టాదారు పాస్ స్తకం ద్వారా , నమోదు అనంతరం ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది. వర్షాకాలంలో యాసంగి సీజన్ ప్రారంభం నాటి నుంచి పంటల సాగు ముగిసే వరకు క్రాప్ కింగ్ తప్పనిసరిగా అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుంది మండల వ్యవసాయ శాఖ అధికారి తన వద్ద ఉన్న టాబ్లో పంటల సాగు నమోదు వివరాలను ఇప్పటికే చేపట్టారు. ఈ మేరకు ఏ పంట ఎన్ని ఎకరాలు

..మిగతా 2లో

### నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిపించాలి

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



నల్గొండ మే 21 (ప్రజా జ్యోతి): నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్లో పట్టభద్రులు అందరూ  మద్దతు ఇవ్వాలి అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మట్లాడుతూ ఎన్నికల సమయంలో క్వింటాల్ కు వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. కానీ ఇప్పుడు సన్న బియ్యానికి మాత్రమే ఇస్తామంటున్న మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతోంది. దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటున్న సన్నాసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే తప్పకుండా మీరు తీర్పును ఇవ్వాలె.  2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చారు. కానీ ఇప్పుడు ఆరు గ్యారంటీల్లో 5 అమలు చేశామని మిగతావేవీ అవసరం లేదన్నట్టుగా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.  అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వాళ్లకు ఓటేద్దామా పదేళ్ల పాటు  నిజాయితీ గా పని చేసిన కేసీఆర్  అభ్యర్థికి ఓటు వేద్దామని ఆయన అన్నారు. కానీ రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ

..మిగతా 2లో

నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిపించాలి

మొదటి పేజీ తరువాయి...

భృతి, జాబ్ క్యాలెండర్ అన్నారు. వాటి ఊసేలేదు.కానీ సిగ్గు లేకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినా అని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చిన అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన అని మనల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాడు. మెగా డీఎస్సీ అన్నారు. ఎంట్రన్స్ పరీక్షకు ఫీజే పెట్టం అన్నారు. కానీ ఇప్పుడు టెట్ పరీక్ష కోసం ఐదు రెట్లు ఫీజు పెంచి రూ. 2 వేలు వసూలు చేస్తున్నారు. గెలిచే వరకు ఒక మాట. గెలిచిన తర్వాత మరొక మాట. ఇలాంటి ప్రభుత్వాన్ని ఓడించాలి.ఈ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేలా నిలదీయాలంటే ప్రశ్నించే వ్యక్తులు కావాలె. నిరుద్యోగులు, పెద్దమనుషులు ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేసిన ప్రభుత్వం ఇది.ఐదు నెలల్లోనే ఐదేళ్ల అపఖ్యాతి మూటగట్టుకున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. అరచేతిలో వైకుంఠం చూపించి.అందరినీ మోసం చేసిన ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేద్దామా ఆలోచించండి.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఎమ్మెల్సీలు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట బీమాకు బయోమెట్రిక్ ప్రతిపాదన

మొదటి పేజీ తరువాయి...



సాగు చేసేది ఉత్పత్తి ఎంత వస్తుంది. పంటల కొనుగోలు చేపడితే ఏర్పాట్లు ఏ మేరకు చేయాలి అనే అంశాలపై అవగాహన కొరకు క్రాప్ బుకింగ్ యాప్ ఉపయోగంలోకి తీసుకువచ్చారు. ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయడానికి పోర్టల్లో నమోదైన విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకొని పంటల వారీగా నిర్ధారించుకోవడానికి రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే మేలనే అభిప్రాయానికి వ్యవసాయ శాఖ దృఢ నిశ్చయంతో ఉంది. వాస్తవ పంటల స్థానాన్ని లెక్కించేందుకు, దిగుబడి పకృతి విపత్తులతో నష్టం సంభవించినపుడు క్షేత్ర స్థాయిలో ఇలాంటి యాప్లో పొందుపర్చడం వల్ల సులభతరంగా ఉంటుంది. రైతుల నుంచి బయోమెట్రిక్ తీసుకొని క్షేత్ర స్థాయిలో పంటప్రదేశాలకు వెళ్లి సమగ్రంగా చర్చించిన తర్వాతే విధి విధానాలు రూపొందించే అవకాశం ఉందని ఆ శాఖ ఓ అధికారి సూచన ప్రాయంగా వెల్లడించారు. జూన్ మొదటి వారం అనగా మరో పక్షం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ఆరంభం కానున్న దృష్ట్యా పంటల బీమా సంబంధించిన మార్గదర్శకాలు, బీమా సదుపాయం కంపెనీలతో సంప్రదించి ప్రీమియంను నిర్ధారించడంతోపాటు ప్రభుత్వం బడ్జెట్ ను కూడా విడుదల చేయాల్సి ఉంది. ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ యోజన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టు కొని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా రైతుల పై ఎలాంటి భారం పడకుండా ప్రీమియం చెల్లించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రకృత్తి విపత్తులకు పంటలు నష్టపోతే బీమా కంపెనీల నుంచి నష్టపరిహారం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ లెక్కన ధరణి రికార్డుల ప్రకారం గ్రామాల వారీగా రైతులు సాగు చేసే వ్యవసాయభూమి విస్తీర్ణాన్ని సర్వే, ఆధారంగా వంటల సాగు బీమా సదుపాయం నష్ట పరిహారం వాటిపై ఉన్నత స్థాయితో కూడిన ఉన్నతాధికారుల బృందం శాస్త్ర సాంకేతిక నిపుణులతో పాటు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించడానికి కసరత్తు జరుగుతుంది.

# జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన




నల్లగొండ మే 21(ప్రజాజ్యోతి): ప్రతినిధి : వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే సందర్భంగా చేయదగినవి చేయకూడని అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ ను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2,లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1 వ అంకెను, ఒక అభ్యర్థి కి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలని వెల్లడించారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3,లేదా రోమన్ తరహాలో మార్క్ చేయవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ ఓటరు నోటాకు ఓటు వేయవలసినట్లయితే బ్యాలెట్ పేపర్ పై 1,2,ప్రాధాన్యతల తర్వాత 3 వ ప్రాధాన్యతా ఓటును నోటాకి ఎదురుగా మార్క్ చేయవచ్చని తెలిపారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలను కలెక్టర్ వివరిస్తూ బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదని, అలాగే బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదని వెల్లడించారు. ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని రాయకూడదని స్పష్టం చేశారు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదని పేర్కొన్నారు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదని, ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదని వెల్లడించారు. అంతేకాక బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలని, అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వచ్చేలా నంబర్ మార్కు చేయకూడదని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు వారి ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# బి ఆర్ ఎస్ వైపు గోల్డ్ మెడలిస్ట్... కాంగ్రెస్ వైపు గోల్డ్ బ్లాక్ మెయిలర్...!

## పట్టభద్రులారా ఆలోచించి... ఓటు వేయండి...మరోసారి కాంగ్రెస్ మాయకు మోసపోకండి....!!

## ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి- మాజీ మంత్రి కెటిఆర్






మిర్యాలగూడ, మే 21, ( ప్రజా జ్యోతి ): ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ వైపు గోల్డ్ మెడలిస్ట్ అభ్యర్థిగా ఉన్నారని... కాంగ్రెస్ వైపు గోల్డ్ బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న ఉన్నాడని..... విజ్ఞానవంతులైన పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని... కాంగ్రెస్ మాయలో పడి మరోసారి మోసపోవద్దని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్ )అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎస్వి గార్డెన్ లో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం సన్నహక సమావేశంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మాయ మాటలతో కాంగ్రెస్ గద్దెనెక్కి ఐదు నెలలు గడిచినా అభివృద్ధి జరగకపోగా కుంటుబడిందని అన్నారు. సాగు,తాగునీరు అందుబాటులో లేక రాష్ట్రం అల్లాడుతుందని అన్నారు. ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇంతవరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ప్రకటించగా, నియామక పత్రాలు అందజేసి తాము ఉద్యోగాలు ఇచ్చామంటూ కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దేశానికి దాన్య భాండాగారంగా మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు. తమ హయాంలో నాట్లు వేసేటప్పుడు రైతుబంధు అందించిన ఘనత తమదని కానీ నేడు సీజన్ ముగిసిన రైతుబంధు అడ్రస్సే లేదని ఆరోపించారు.రైతు రుణమాఫీ,బోనస్ ధర కల్పనపై రైతులను రేవంత్ సర్కార్ దగా చేస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రం దివాళా తీసింది అని పేర్కొనటం పరిపాలనపై ఆయనకున్న అవగాహన రాయిత్యాన్ని బయటపెడుతుందన్నారు, ఈ ప్రకటనతో రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు వెనక్కి పోయి రాష్ట్రం అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో కరెంటు కోతలు,నీటి కొరతలు ఏర్పడ్డాయని ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ మాయమాటలకు మరోసారి మోసపోవద్దని కోరారు. బిఆర్ఎస్ పార్టీ వైపు రైతు కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి బిట్స్ పిలానీలో గోల్డ్ మెడల్ సాధించిన ఎనుగుల రాకేష్ రెడ్డి ఉన్నారని అన్నారు.మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే చట్టసభల్లో ప్రశ్నించే గొంతుక అవుతాడని అన్నారు. కాంగ్రెస్ వైపు అనేక కేసులువున్న బ్లాక్ మెయిలర్ ఉన్నారని విజ్ఞానవంతులైన పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన వాగ్దాటితో సభను ఉర్రుతలూగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తానని, జీవో నెంబర్ 46 రద్దు చేసేలా కృషి చేస్తాననిఅన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు పర్యాయాలు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించిన విజ్ఞానవంతులు మరోసారి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలను కాపాడుకునేందుకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న 14 వేల మంది పట్టభద్రులు బి ఆర్ఎస్ కు ఓటు వేసి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త శక్తివంతన లేకుండా కష్టపడి రాకేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే లు తిప్పన విజయసింహారెడ్డి, గాదరి కిషోర్, నోముల భగత్, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అన్న భీమోజు నాగార్జున చారి,ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

## టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్



నల్గొండ టౌన్ మే 21 (ప్రజా జ్యోతి): నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కోరారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న జర్నలిస్టుగా అనేక సమస్యలపై పోరాటం చేస్తూ వస్తున్నాడని అన్నారు. నిరుద్యోగుల సమస్యలపై అతనికి పూర్తి అవగాహన ఉందని తెలిపారు. గతంలో కూడా ఎమ్మెల్సీగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమి చెందాడని అన్నారు.తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తిని చట్టసభలకు పంపిస్తే నిరుద్యోగుల గొంతుక అవుతాడని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఆలోచించి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్,నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ నాంపల్లి నరసింహ,న్యాయవాదులు మేడ మోహన్ రెడ్డి, లింగంపల్లి శ్రీను,జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉమా శంకర్, కన్వీనర్లు నల్లగంటి రాంబాబు,పొన్నం రవీందర్, జిల్లా రమణారావు,పసుపులేటి ప్రసాద్, సత్యనారాయణ, నాంపల్లి భాగ్య తదితరులు పాల్గొన్నారు



## సంస్థాన్‌లో రాజీవ్ వర్ధంతి

సంస్థాన్ నారాయణపురం, మే 21, (ప్రజాజ్యోతి) : స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవ చేశారని సంస్థాన్ నారాయణపురం పట్టణ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి చంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాభివృద్ధికి ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలను చేపట్టాడన్నారు. నేడు దేశంలో ఉన్న సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు కారణమన్నారు. యువతకు 18 ఏళ్ల వయసుకే ఓటు హక్కులు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ దే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరు శ్రీనివాస్, గుత్తా శేఖర్ రెడ్డి, ఉప్పల నాగరాజు, గునుగంటి రాజు, దూసరి వెంకటేష్, మురళి, వంశీ, స్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



నాంపల్లి, మే,21(ప్రజా జ్యోతి):ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ కి మొదటి ప్రాధాన్యత మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని నాంపల్లి మండల కన్వీనర్ సుధాకర్ మహారాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. మండలంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజాస్వామ్య పట్టభద్రులు ఆలోచన చేసి మీ అ మూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని కోరుతూ ఈనెల 22వ తారీఖున నల్గొండ జిల్లా కేంద్రం లో జరగబోయే బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్స్ సురేష్ , చిరంజీవి మండల నాయకులు,రాజు నరేందర్, మోహన్, గిరి ప్రసాద్, గిరి రావణ్, ముకేష్ మాహారాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల స్లిప్పుల పంపిణీ

నడిగూడెం, మే 21, ప్రజా జ్యోతి: ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను మండలంలో పంపిణీ చేసినట్లు తాసిల్దార్ హేమమాలిని తెలిపారు. మంగళవారం పత్రికల వారితో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించామని తెలిపారు.





## మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేరుస్తాం

### లితీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి
### జీవో నెంబర్.317, 46 సమస్యల పరిష్కారం కోసం క్యాబినెట్‌సబ్ కమిటీ
### ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
### మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్

నల్లగొండ మే 21 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతిని హామీని నెరవేరుస్తామని ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మళ్లీ అన్ని సంక్షేమ పథకాలు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ తో పాటు నోటిఫికేషన్ పై సంపూర్ణ స్పష్టత ఇస్తామని వెల్లడించారు. జీవో నెంబర్ 46, 317, ఇతర ఉద్యోగుల సమస్యలపై తమ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తుందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై తీన్మార్ మల్లన్నను ఓడించేందుకు కుట్ర పూరిత వ్యాఖ్యలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలంతా దీనిని గమనించాలని కోరారు. గత 10సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై తీన్మార్ మల్లన్న పోరాటం చేసి తీవ్రంగా ఎండగట్టాడని అన్నారు. ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న చట్టసభలలో ఉంటే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు.మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ బిజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వాలు గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులను అన్ని విధాలుగా మోసం చేశాయని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిరుద్యోగులంతా ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజలంతా పోరాటం సాగించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే కెసిఆర్ పాలనలో అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుక అయిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశలు నెరవేరుతాయని తెలిపారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ జెడ్పిటిసి గుంజ రేణుక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుతో కొత్త చరిత్రకు మలుపు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కదారి రజినీకర్ రెడ్డి



నాగారం మే21 ప్రజా జ్యోతి: నల్గొండ వరంగల్ ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చింతపండు నవీన్ తీన్మార్ మల్లన్న గెలుపొందితే రాష్ట్రంలో కొత్త చరిత్ర మలుపు తిరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి రజినీకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపొందితే రాష్ట్ర అభివృద్ధిలో జోడెడ్ల బండి తీరుగా సమన్వయ స్ఫూర్తితో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న సకల సంపదను దోచుకుని దాచుకొని తింటుంటే, కూటికి లేని బిఆర్ఎస్ నాయకుడు కోటీశ్వరుడైన వేల ప్రతిపక్ష నాయకుడిగా మన నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నేతృత్వంలో బిఆర్ఎస్ అహంకార ధోరణి పోకడలను, ప్రజా వ్యతిరేక విధానాలను, ఎప్పటికప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమాల నాయకత్వంలో ప్రజల్ని ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ చేస్తున్న మోసాలకు ప్రజలు గురికా వద్దని తెలియజేసిన మహా ప్రజాఉద్యమాల రథసారధి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అని, అటు మీడియా ద్వారా తెలంగాణ ప్రజానీకానికి తెలియపరిచిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. ప్రజల జీవన స్థితిగతులను అధ్యయనం చేసి ప్రజల సమస్యల్ని పరిష్కారం చేయడంలో మనసున్న మహారాజు మన నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅని తెలియజేశారు. నాటి బిఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి తిమింగిళ్ళాలను క్యూ న్యూస్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తూ, అవినీతిపరులను ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా, బెదిరింపులకు భయపడకుండా, ప్రశ్నించే గొంతును నొక్కాలని అక్రమ కేసులల్లో, జైల్లో నిర్బంధించిన, తనను భౌతికంగా అంతమొందించాలని ఎన్నోసార్లు అతనిపై దాడి జరిగిన కానీ మొక్కవోని ధైర్యంతో ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. ప్రజలకు కావలసిన తక్షణ సమస్యలను పరిష్కరించడంలో భవిష్యత్తు మార్గానికి దిక్సూచి, నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తు మార్గాన్ని మల్లన్న చూపుతాడని తెలిపారు. కావున నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రులు, విద్యార్థులు, మేధావులు, తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.


# మే 28 29 30 తేదీలలో ఉపాధి హామీ చట్ట రక్షణ మండల సదస్సులు

**వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య**



నల్గొండ టౌన్ మే 21 (ప్రజా జ్యోతి): పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నీరుగారిచి నిర్వీర్యం చేస్తుందని చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య కోరారు.నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొనీ ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టరక్షణ కోసం ఈనెల 28 29 30 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా మండల సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఈ సదస్సులో వేలాది మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు గురించి క్రమేపీ చట్టం లేకుండా చేస్తున్నాడని మోడీ విధానాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని తెలిపారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో పని దినాలు తగ్గిపోయాయని గ్రామీణ ప్రాంతంలో ఉన్న కార్మికులు ఉపాధి పై ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు

2014 ఎన్నికల ముందు మోడీ. స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి భారతీయుల అకౌంట్లో ఒక్కొక్కరికి 15 లక్షలు వేస్తానని చెప్పి ఎన్నికల్లో వాగ్దానం చేసి పది సంవత్సరాలు గడిచింది ఓట్లు వేయించుకున్నారు.ఎన్నికల్లో గెలిచాక ఒక్కరి అకౌంట్లో ఒక రూపాయి వేసింది లేదని, విమర్శించారు. మతం పేరుతో కాలం వెళ్ళదీస్తున్న మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనం తెచ్చింది లేదు. కనీసం నల్లధనాన్ని దాచుకున్న వారి పేర్లను బయట పెట్ట లేదుని. మతం పేరుతో దేశంలో ఉన్న 8%శ%% శాతం హిందువులను మోసం చేస్తూ జీఎస్టి పేరుతో నిత్యవసర సరుకులపై పాల ప్యాకెట్లపై %డ%పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి,అచ్చేదిన్ ఆయేగా అని చెప్పిన మాటలు ఏమాయ్యాయని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఈ దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని నిర్మూలిస్తానని చెప్పిన ఆయన అధికారంలో కి వచ్చేనాటికి 2:30 కోట్ల నిరుద్యోగులు ఈరోజు 14 కోట్లకు పెరిగిపోయారని ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలు లాభాల్లో నడుస్తున్న పరిశ్రమలన్నీ మూత వేసి సుమారు 181.2 కోట్ల మందిని నిరుద్యోగుల్ని తయారుచేసిన ఘనత మోడీ ప్రభుత్వాన్నిదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28 29 30 తేదీల్లో జరుగు ఉపాధి హామీ చట్ట రక్షణ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య జిల్లా నాయకులు దండెంపల్లి సరోజ. కత్తుల లింగస్వామి. కంబాలపల్లి ఆనంద్. మన్నెం బిక్షం. వుడుగుండ్ల రాములు. చింతపల్లి లూర్దు మారయ్య. గండమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



# మనస్థాపానికి గురై వ్యక్తి మృతి

మోతె మే 21( ప్రజా జ్యోతి ): మనస్థాపానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మోతె మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తిరుమలాయపాలెం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామానికి చెందిన కంచెం కోమరయ్య తండ్రి లాలయ్య వయస్సు 38 సంవత్సరాలు, కులం ముదిరాజ్, వృత్తి చేపల వేట , అనునతనికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం, అట్టి విషయంలో కుటుంబ సమస్యల వలన అతనికి అతని భార్య కు మధ్య మనస్పర్ధలు వచ్చి అతను గత వారం రోజుల క్రింద అతని భార్య అయిన కంచెం రమతో గొడవ పడగా ఆమె తన ముగ్గురు పిల్లలను తీసుకొని తన పుట్టింటికి తీసుకొని వెళ్ళగా అట్టి విషయంలో కంచెం కోమరయ్య మనస్థాపం చెంది ఆదివారం నాడు రాత్రి సమయంలో తాను ఊర్లుగొండ గ్రామ శివారుకు వచ్చి అక్కడ ఉన్న తనకు తానుగా చనిపోవాలనే ఉద్దేశ్యం తో కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను పట్టుకొని కరెంట్ షాక్ తో చనిపోయినాడు, మృతుని భార్య ఫిర్యాదు మేరకు మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి కేసు నమోదు చేశారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

**పార్లమెంట్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజవర్గం లో 50 వేల మెజార్టీ ఖాయం: ఎమ్మెల్యే మందుల సామేలు:**

తిరుమలగిరి మే 21 (ప్రజా జ్యోతి) : నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాలలో ఈనెల 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉద్యమకారుడు ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు మంగళారవునాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినవారు పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని ఏలిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి మొత్తం అప్పుల ఊబిలోకి నెట్టారని ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తన సొంత సంక్షేమం చూసుకున్నారని ఆయన అన్నారు గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఒక శక్తిగా నిలిచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి పోటీగా అత్యధిక ఓట్లు సాధించారని చెప్పారు ఈసారి ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీని తీసుకోవడానికి మండలం పరిధిలోని అందరు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సైనికులు పనిచేయాలని ఆయన కోరారు అదేవిధంగా జూన్ 2న జరిగే తెలంగాణ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆర్ గ్యారంటీలో అన్ని గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని ఆయన అన్నారు రైతులు పండించిన సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించింది అని చెప్పారు రానున్న రోజుల్లో రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్నబియ్యాన్ని సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా అమలు చేసి తీరుతారని గత ప్రభుత్వంలో రైతు సంక్షేమ ని విస్మరించిన బిఆర్ఎస్ పార్టీ నేడు కావాలనే రైతులను రెచ్చగొట్టడానికి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం కోసం ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని పార్టీలో చురుగ్గా పనిచేసిన వారికి అవకాశం కల్పిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్ అవిల మల్లు సర్పంచ్ జోజి సుంకరి జనార్ధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య మీడియా ఇంచార్జ్ కందుకూరు లక్ష్మయ్య ఎల్సోజ్ నవీన్ రాకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థిని గెలిపించండి

సంస్థాన్ నారాయణపురం, మే 21, (ప్రజాజ్యోతి) : నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరు వీరారెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో బిజెపి పదాధికారుల సమావేశం జరిగింది. అనంతరం పట్టభద్రులను కలిసి బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. దేశంలో మోడీ మరో మారు ప్రధానమంత్రి కాబోతున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్, నాయకులు జక్కలి రాజు యాదవ్, భాస్కర్ నరసింహ గౌడ్, వంగరి రఘు, బండమీది కిరణ్, కొర్ర శంకర్, సంపత్తి సుధాకర్ రెడ్డి, గొల్లూరు యాదగిరి, సురివ్వి వెంకటేష్, బీరప్ప, చిలువేరు వెంకటేష్, పుష్కాగుల గిరి తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



తిరుమలగిరి మే 21 (ప్రజా జ్యోతి) : తుంగతుర్తిమాజీ శాసనసభ్యులు .గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం. ఈ నెల 27 న జరిగే నల్లగొండ , వరంగల్, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు ,ప్రశ్నించే గొంతుక , బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ లో కేంద్రంలో తహశీల్దార్ , ఎంపి డి ఓ మున్సిపల్ కార్యలయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, కల్లేట్లపల్లి శోభన్ బాబు, దుపటి రవి, బర్ల వెంకన్న,సంకేపల్లి నరోత్తం రెడ్డి, మూల వెంకట్ రెడ్డి, యాకుబ్, బెడిదే కరుణాకర్,త్రిశుల్, వెంకన్న జగన్,కృష్ణ, మల్లేశ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురంలో దొంగతనం



సంస్థాన్ నారాయణపురం, మే 21, (ప్రజాజ్యోతి) : సంస్థ నారాయణపురం మండలం కేంద్రంలోని కుమ్మరి వాడ కాలనీలో చిలువేరు వెంకయ్య ఇంటిలో దొంగలు సుమారు నాలుగు లక్షల విలువైన సొత్తు ను ఎత్తుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9వ తేదీన నాలుగున్నర తులాల బంగారం ,55 తులాల వెండి ఆభరణాలు ఇంటిలో దాచి ఉంచినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం చూసేసరికి బంగారు వెండి ఆభరణాలు కనపడలేదన్నారు. వాటిని దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్సై జగన్ ఇంటి పరిసరాలను పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుక

పెన్ పహాడ్ మండలం మే 21 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధంతికి హాజరైన గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అత్తి కేశవులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

కోదాడ టౌన్ మే 21 (ప్రజా జ్యోతి)

దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న,దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో

మంగళవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తొలిత కాంగ్రెస్ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన



మహానీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని పేర్కొన్న ఆయన దేశంలో



# ఊసరవెల్లి రంగులు మారుస్తది... రేవంత్ రెడ్డి మాటలు మారుస్తడు

**మోసపూరితమైన మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**

**తీన్మార్ మల్లన్న ఓ బ్లాక్ మెయిల్**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**

హాలియా,మే21(ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మోసపూరితమైన మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఊసరవెల్లి రంగులు మార్చినట్టే సీఎం రేవంత్ రెడ్డి మాటలు మారుస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ధ్వజమెత్తారు. మంగళవారం నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో నిర్వహించిన సన్నహాక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలల నుంచి ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ సీఎం రేవంత్ రెడ్డి బొంకుతున్నాడని కేటీ రామారావు ఆరోపించారు. గత పది ఏళ్లలో తమ ప్రభుత్వం పదిలక్షల ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు డిసెంబర్ 9న రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని, రైతుబంధు ఇస్తానని రైతులను మోసం చేశారని ఆరోపించారు.అంతేకాకుండా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ 500 బోనస్ ను ఇస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. బోనస్ పై సీఎం రేవంత్ రెడ్డి మాట



మారుస్తున్నారని కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని దొడ్డు వడ్లకు ఇవ్వమని మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఇచ్చిన నెలలోపే కేఆర్ ఎం బి కి అప్పగించారని మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓ బ్లాక్ మెయిల్ అని ఆయన గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులందరిని బ్లాక్ మెయిల్ కు పాల్పడతాడని ఆరోపించారు. ఉన్నత విద్యావంతుడైన రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి,జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్ కుమార్,గాదరి కిషోర్,ఇస్లావత్ రామచందర్ నాయక్,రాజీవ్ సాగర్,మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి,కడారి అంజయ్య యాదవ్,ఎంపీపీలు పేర్ల సుమతి, బొల్లం జయమ్మ,బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నల్లగొండ సుధాకర్,వర్ర వెంకటరెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఎర్రవరం నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు

కోదాడ టౌన్ మే 21 (ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని ఎర్రవరంలో కొలువు దీరిన దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన మంగళవారం గణపతిపూజ, విష్వక్సేనఆరాధన,పుణ్యాహవచణ,మూల ముర్తులకు సప్తకలశ స్థాపన, మృత్యగ్రహణము, అగ్నిప్రతిష్టాపన వంటి పూజ కైంకర్యాలను ప్రధాన అర్చకులు. ఇనుపకుతికెల నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు. బుధవారం నృసింహ జయంతి సందర్భంగా ఉదయం పలు పూజ కార్యక్రమాలతో పాటు స్వామి వారి కల్యాణ క్రతువులను నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని వసతులు



కల్పిస్తున్నారు. కోదాడ రూరల్ పోలీసులు ఆధ్వరర్యంలో ఎలాంటి సంఘటనటు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ



గౌరవ అధ్యక్షులు బాషబోయిన బాస్కర్రావు. కోర్కమిటీ గౌరవ అధ్యక్షులు వీరేపల్లి బ్రహ్మయ్య చౌదరి. బెల్లంకొండ ఉపేందర్. వీరేపల్లి నాగేంద్రప్రసాద్, బాషబోయిన చిన్న గోపయ్య, యానాల వెంకటయ్య, బూర లక్ష్మీనారాయణ. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు. ప్రజలు పాల్గొన్నారు

# విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలి

## భూతులు మాట్లాడే వ్యక్తి కావాలా హక్కుల కోసం పోరాడే వ్యక్తి కావాలా

## రాకేష్ రెడ్డి

## ఎన్నికలకు ముందు అందరికి అన్ని కానీ ఇప్పుడు కొందరికే అన్ని: కేటీఆర్



హుజూర్ నగర్ మే 21 (ప్రజా జ్యోతి): పట్టభద్రులంతా ఆలోచించి ఓటు వేయాలని విద్యావంతులు యొక్క హక్కుల కోసం పోరాడే వ్యక్తులు కావాలో లేక నిరంతరం బూతులు మాట్లాడే వ్యక్తి కావాలో నిర్ణయించుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రులు ఎన్నికల సన్నాహక సమావేశానికి, ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్, మాజీ మంత్రులు,జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతులు కోసం పోరాడే వ్యక్తికే ఓటు వెయ్యండి.విద్యావంతులు హక్కుల కోసం,పోరాడితాను.నోరు తెరిస్తే భూతులు మాట్లాడే వ్యక్తి కావాలా.? హక్కుల కోసం పోరాడే వ్యక్తి కావాలా అని అన్నారు.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ జై తెలంగాణా అంటే జైలులో పెడతానన్న,భయపడకుండా హుజూర్ నగర్ కార్యకర్తలు ఉద్యమం చేశారు. రాకేష్ రెడ్డి మంచి విద్యావంతుడు, ఉన్నత చదువులు చదివి అమెరికాలో ఉద్యోగం చేసి ప్రజా సేవకోసం రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తి అని జర్నలిజం ముసుకులో ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు సంపాదించిన వ్యక్తీ మల్లన్న. మన సమస్యల పరిష్కారం కోసం జరిగే ఎన్నిక ఇది,పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కొంతమంది నాయకులు పదవులు అనుభవించి పక్కకు వెళ్ళారనీ నల్గొండ, హుజూర్ నగర్ లో ఒడగొట్టి, సిఎం అంటే ఏం ప్రయోజనం..? ఎన్నికలకు ముందు అభయహస్తం, ఇప్పుడు భస్మాసుర హస్తం. రైతు బిడ్డలకు కాంగ్రెస్ 2లక్షల రుణమాఫీ చేస్తాననీ ఇప్పటి వరకు చేసిందా..? రేవంత్ దేవుళ్ళ మీదా ఒట్టు వేసి, దేవుళ్ళను మోసం చేశాడు. రేవంత్ ఆగస్టు నెలలో రుణమాఫీ అన్నాడు కానీ సంవత్సరం చెప్పలేదనీ ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు వరి కింట్టకు 500బొనస్ అన్నారు కానీ, సన్న వడ్లకే బొనస్ అని మాటా మార్చారు. ఎన్నికలకు ముందు అందరికి అన్ని కానీ ఇప్పుడు కొందరికే అన్ని. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి రేవంత్ రెడ్డి నాట్లనాడు ఇవ్వవలసిన రైతు బంధు, ఓట్లనాడు ఇస్తా అంటున్నాడు. కాంగ్రెస్ పార్టీకి కత్తి ఇచ్చి, మమ్మల్ని యుద్ధం చేయమంటే ఏం చేయాలి..? ఒక్క ఎమ్మెల్సీ ఎన్నికతో ప్రభుత్వం తారుమారు కాదనీ రాకేష్ రెడ్డి రైతు బిడ్డగా మీకోసం పోరాడుతాడు. బిట్స్ బిలానిలో గోల్డ్ మెడల్ పొంది,అమెరికాలో ఉద్యోగం చేసి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాడు. ఇక్కడ గోల్డ్ మెడలిస్ట్,అక్కడ గోల్డ్ ఎత్తుకపోయే వ్యక్తీ. 56 క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి.74రోజుల జైలులో ఉన్న వ్యక్తీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, యూట్యూబ్ చానల్ ద్వార అనేక మందిని బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తీ. సిఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతాడు. ఏరికోరి కరెంట్ కష్టాలు తెచ్చుకున్నారు.కెసిఆర్ పాలనలో 2లక్షల ఉద్యోగాలు ఇచ్చాము,కానీ ప్రజల్లోకి తీసుకవెళ్ళలేకపోయం.నాగార్జున సాగర్ జలాలను తీసుకెళ్తున్న, ప్రభుత్వాన్ని మల్లన ఒక్కమాటైన అడిగాడా..? కెసిఆర్ ప్రభుత్వంలో టెట్ పరీక్ష ఫీజు 400,రేవంత్ రెడ్డి సర్కారు వచ్చాక 2000. హుజూర్ నగర్ లో ఒక అనామకుడునీ తీసుకవచ్చి ఎమ్మెల్యేను చేశాం.కానీ అతను పార్టీ మారాడు. ఇక్కడ పోయింది చెత్త మాత్రమే. అతని వెంట తన ఊరి సర్పంచ్ కూడా వెళ్ళలేదు. పోయింది అధికారమే,పోరాడే దమ్ము కాదనీ అన్నారు. విద్యావంతులంతా ఒకసారి ఆలోచించి సమస్యలపై పోరాటం చేసే వ్యక్తి రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ ఇన్చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి,కొప్పుల సైధి రెడ్డి, జక్కుల నాగేశ్వరరావు అమర్ గౌడ్, కడియం వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీహరి మఠంపల్లి అధ్యక్షులు పిచ్చయ్య గరిడేపల్లి మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్ సీనియర్ నాయకులు కోట నాయక్ తెలంగాణ ఉద్యమకారుడు నగేష్ రాథోడ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మే 21, ( ప్రజా జ్యోతి ): రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ )అన్నారు. రాజీవ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు కే.శంకనాయక్ తో కలిసి రాజీవ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా రాజీవ్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. సాంకేతిక అభివృద్ధితో దేశాన్ని ముందుకు నడిపించిన ఘనత రాజీవ్ గాంధీ దే అని అన్నారు. దేశం కోసం తన ప్రాణాల్ని అర్పించిన త్యాగశీలి రాజీవ్ గాంధీ అన్నారు. ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, ఏం ఏ సలీం, ఆరిఫ్,చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# వాకర్స్‌తో నడక కలుపుతూ రాకేష్ రెడ్డి ప్రచారం

మిర్యాలగూడ, మే 21, ( ప్రజా జ్యోతి ): ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో తెల్లవారుజామునే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్ఎస్పి క్యాంప్ మైదానంలో ఉదయం పూట నడక నిర్వహిస్తున్న వాకర్స్ తో కలిసి నడుస్తూ, సమస్యలపై తెలుసుకుంటూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. తాను ప్రజా సమస్యల పై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక నవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, యువ నేత నల్లమోతు సిద్ధార్థ, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున చారి, ఎడవల్లి శ్రీనివాస రెడ్డి, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.